◆కథానిక

# మండే వెన్నెల

సి.సుజాత

అసలా వేడి నా వంట్లోకి ఎలా వచ్చి చేరిందో నేనప్పుడు సరిగ్గా చెప్పలేను. అరి కాళ్ళలోంచి నిలువెల్లా నన్ను రగిల్చేస్తు నాలో జొరబడిన, ఆ వేడి,.. జీవితం కడ వరకూ కాల్చేస్తుందని మటుకు చెప్పగలను. నేను రంగు రంగులుగా ఎన్ని మార్పులు పొందానో, నెమ్మదిగా ఎల్లాగు రంగు వెల సిపోయానో తలుచుకొంటే నాకే చిత్రంగా అనిపిస్తుంది. డిగ్రీ అయ్యాక రెండేళ్ళపాటు ఖాళీగా ఇంట్లో కూర్చున్నప్పుడు, అప్పుడే నాన్న పోవడం, అమ్మ నేనూ అన్నకు భారం కావడం ఇదంతా ఒక్కసారే మీదపడలేదు. చలి రాత్రులు నెమ్మదిగా వేడెక్కినట్టు అనుభవంలోకి వచ్చింది జీవితం. అమ్మ కాస్త గారాబం తగ్గించి భయం భయంగా నన్ను పనిలోకి దింపడం వరకూ వచ్చాక, అయిష్టంగానూ, అవసరం కొద్దీనూ నేను ఆందిట్లో కూరుకుపోతుండగా వచ్చింది ఓ బుల్లి ఉద్యోగానికి పిలుపు. కత్తిరించిన రెక్కలు మెల్లమెల్లగా కాదు కాదు గబగబా మొలుచుకొచ్చినట్లయింది. ఉన్న ఊరినీ, కన్నతల్లినీ అల్లా వదిలేసి ఇలా మహాపట్నపు వడిలోకి వచ్చిపడ్డాకనా... ఇక్కడ కాస్తంత గాలికి, వెలుతురికీ, తిండికీ, కనీసం నిద్రకీ దూరం అయ్యాకనా..

అప్పుడేనా..సరిగ్గా చెప్పలేను.

ఆ వచ్చిన ఉద్యోగమూ రెండు నెలలు తిరగకుండానే నన్ను వదిలేశాక.."నీవు తిరిగి పల్లెకు వచ్చినా, అమ్మకూ, నీకూ నేనేం పెట్టగలనూ..అక్కడే సర్దుకో.. అని అన్న ఉత్తరం అందుకొన్నాకా..! ఆకలితో ప్రాణం ఉంగలు చుట్టుకుపోవడం తెలిసివచ్చా కనే..ఇంకో పెద్ద కంపెనీలో, అక్కడే ఉద్యోగానికి అవకాశం వచ్చింది సరిగ్గా అప్పుడేనా.

వెన్నెల భగ్గుమని మండిపోవడం అనుభవంలోకి వచ్చింది. అసలా ఉద్యోగమే పెద్ద గమ్మత్తు. దాన్ని ఉద్యోగం అంటామా..! మా నాన్నంత వయసులోనూ, లావుగానూ, బలంగానూ, తెల్లని మంచుముక్కలాంటి కోట్లు తొడుక్కునే మనిషి అంత తెల్లగానూ నవ్వి.. నావైపుచూసి నన్నుమెచ్చుకొన్నాడే..అదేవేళ..అవును సరిగ్గా అప్పుడే.. నేల్లోంచి,.. నా అరకాళ్ళలోకి జలజలమని ప్రవహించిన మంట.. 'ఇంత చక్కని వళ్ళుకోసం పల్లెలో నువ్వేం తిన్నావు..' ఇదీ ఇంటర్వ్యూలో సూటిగా నన్ను అడిగిన ప్రశ్న. ఇక వర సాగ్గా ప్రశ్నల పరంపర. ఎల్లాగొచ్చావ్? ఎక్కడున్నావ్.. ఏం తిన్నావ్.. ఇప్పడయితే ప్రశ్నకు ఎలా నవ్వాలో, ఏ ప్రశ్నకు సిగ్గుపడాలో...ఏ ప్రశ్నకు అవునని చెప్పాలో సరిగ్గా బాగా తెలుసు. అవునమటుకు కంటే కాటుకకు కూడా గుండె కరిగి, నా కన్నీళ్ళతో కరిగి, ఎలా బుగ్గమీద నుంచి పైటమీదకు జారిందో మొకం కందిపోయి, మాట గడ్డకట్టి నేనెలా మూగనైనాన".. ఆయన నన్ను కూర్చోమన్నారు. నా ఎదురుగ్గా ఆ మూలగా ఉన్న ఫ్రిజ్ తెరచి చల్లని మంచి నీళ్ళిచ్చారు. కన్నీళ్ళతో, కళ్ళు మబ్బులు కమ్మినా ఆ ఫ్రిజ్‌లో ఎన్ని తినేందుకు అమరిగ్గా ఉన్నాయో కళ్ళుపట్టేశాయి. ఒక్క చిరునవ్వుతో ఆయనా దాన్ని అర్థం చేసుకొన్నమనుకొంటూ..చకచకా ఆయన డబ్బు లెక్కెట్టారు అవసరపడినట్టు. భగభగమండేలా ఆకలిని నా అవసరాలను తీర్చగల ఆ డబ్బునెవు నేను ఎల్లా చూశానో మరి!

ఆయన తన ఎదురుగ్గా వుండే గ్లాస్ డోర్స్‌లోంచి నేనెలా కనిపిస్తానో చూపిస్తూ. అక్కడ ఆయనకు ఎదురుగా, నాకోసం ఏర్పాటు చేసేందుకు వీలున్న అందమైన బుల్లి పార్టిషన్ రూమ్ గురించి, అందిట్లో రివాల్వింగ్ ఛెయిర్, ఫోన్ గుర్చించి తోనే విన్నాను. కళ్ళజోడులోంచి కళ్ళెగరేసి చెక్‌బుక్‌మీద సంఖ్యవేసి చూపిస్తూ, ఇంత చాలా అని అడిగితే నేను కళ్ళు తిప్పుకోలేక పోవడం నాకు బాగా అర్థం అయింది. ఆ నిమిషం నేను ఉంటున్న గూట్లో వెలిగించేందుకు కొవ్వొత్తికి కూడా పైసలు తక్కువే నా పర్సులో. ఆయన తన జేబులోంచి తెల్లని కర్చీఫ్ తీసిచ్చారు. నా కంటి కాటుక మరకలు పడి అది వెలుగు చీకటిలా తయారయింది. నాకు ఆఫీస్ వర్క్ కొత్తయినా చేయబోయే టైపిస్ట్ ఉద్యోగానికీ, టైప్ సరిగ్గా లేకపోయినా, నిమిషాలమీద ఆర్డరు టైపు చేయించి నా చేతిలోపెట్టారాయన. అవ్వాళ మొట్టమొదటిసారిగా పడవవంటి కారెక్కాను. వెలుగు తక్కువగా ఉన్న ఆ రెస్టారెంట్‌లో నా గురించి నెమ్మదిగా ఆయనకు చెవుతూ ఎన్నడూ తినవంత తిన్నాను. కోవెల కోనేట్లకు సాయంత్రాలు మంచినీళ్ళుమోస్తూ, నేను ఊహించని భవిష్యత్ స్వప్నాలు ఆయన చాలా ఆసక్తిగాగ విన్నారు. ఆయన్ను గురించి నేనెక్కువ అడగనూ లేదు. ఆయన చెప్పనూ లేదు. రాజా రాణీలా బతుకుదువు ఫా...అంటూ ఆయన నా భుజం చుట్టు చేయి వేసే చనువుగా నా వళ్ళో ఉన్న పర్స్‌లో ఉంచిన డబ్బు పదిలంగా పట్టుకొని నేనెప్పుడూ నిలబడే బస్టాప్ బస్ కోసం ఎదురుచూస్తుంటే "అబ్బ ఎంతసేపు నిలబడతాం బాబూ"



అనిపించేసి ఎంతో ఆశ్చర్యం వేసిందని. ఆ తరువాత చాలా సంవత్సరాలు నిజంగావే ఆ బస్టాఫ్‌లో నిలబడే అవకాశమే రాలేదు.

ఇంత హీనమైన బతుకులోకి ఎల్లాగా వడిచెళ్ళగలిగావే బతికేందుకు ఇటువంటి జీవితమే ఎంచుకోవాల అని అప్పటివ రకూ నాలో స్నేహంగా ఉన్న నేస్తాలు నన్ను దూరంగా ఉంచేసినా...నేను చెప్పేం దుకేముందీ. సాధారమైన బతుకు కోసం నేనప్పటికే అన్ని ప్రయత్నాలు చేశాను. ఏది మంచి ఏమి చెడూ అని నిర్ణయించు కొనే అవకాశమే రాలేదు. జీవిక కోసం నేను అడుగుపెట్టిన ప్రతిచోటా తూగింది నా శరీరం మాత్రమే. రంగుకింత, కళ్ళ మెరుపుకింత, జట్టుపొడవుకింత అంటూ కొలతలు, లెక్కల మధ్యన నన్ను ప్రేమతో కౌగలించుకొన్న జీవితం ఇదీ! అన్నవదిలిం చుకొన్నా అమ్మా, నేనూ ఇద్దరికీ ఒకళ్ళకి ఒకళ్ళం భారం.

బొద్దుగా గుండ్రంగా ఉండే నేను నాజూగ్గా, మల్లెమొగ్గలా మారిపోవడమూ, బుగ్గలకు రంగేసినట్లుగా పెదవులమీదకి, నవ్వును అతికించటమూ వంటి విద్యలు అలవోకగా పట్టుపడ్డాయి నాకు. కోవెల్లో వెరిసిన పారిజాతపువు వంటి కూతరు, కాయితంపూవులాగగా ఎల్లా జారిపో యిందో చూచాక అమ్మ, తుఫాన్ తాకి డికి కూలిపడిపోతున్న మహావృక్షపు చూవు చూసింది నావైపు. అన్నా పొమ్మన్నాక, మా వూళ్ళోంచి ఇక్కడ ఎల్లా వాలిపోయిందో అంతే అటు తరువాత ఆవిడ ఫీధిమొకం చూడలేదు. వళ్ళూ మనసూ దహించుకు పోయేలాగా ఇద్దరం ఆడవాళ్ళం ఒక ళ్ళనొకళ్ళం తప్పించుకుతిరిగేవాళ్ళం. చాలా




రాత్రయినాకే సాధారణంగా అమ్మ నీరసం తోనో, నిద్రతోనో, నేలమీద వరిగి పడి పోయి ఉన్నప్పడే నేనింటికి చేరుకొనేదాన్ని. చల్లని నీళ్ళతో, బుగ్గల రంగు కడు క్కొన్నట్లుగానే పెదులమీద నవ్వునీ కట్టిన చీరనీ మూలకి విసిరిపారేసేదాన్ని. ఆక లితో కడుపు దహించేలా చేసి నన్ను నేను పరీక్షకు గురిచేసుకొనేదాన్ని. నన్ను నేను అమ్ముకొంటున్నానన్న వేదన నన్ను రగిల్చేది. నా మంచం ఎదురుగ్గా గోడని హేంగర్‌కు, మా పల్లెలో నేను సాయంత్రాలు కట్టుకొనే ఎర్రపూల పాతచారీ వేలాడుతుంటుంది. దాన్ని అలా దీక్షతో చూస్తుంటే నాకళ్ళు ఎర్రబడి నిద్ర దూరంగా పారిపోయేది. ఆ ఎర్రపూల చారినే సాయంకాలం వేళ ల్లోనే కట్టుకొని వేణుగోపాలుడి ఆలయం పక్కనే కోనేట్లోంచి మంచినీళ్లు ముంచు కొన్తూ నీళ్ళు తొణికిపడి ఓ పద్క్క తడిసిపోతుంటే పూజారిగారమ్మాయితో నే చెప్పకొన్న కమ్మని ఊసులు, కన్న కలలు, ఒక్కొక్కటి మంది రాలిపోయి ఎడారి వంటి బతుకు చేతికి చిక్కటం వరకూ కళ్ళ ముందు కదులుతుంటే, గుండె గుంటకి కన్నీళ్లు ఆవిరై, మిగిలిన పొడి కళ్ళతో

నిద్రపట్టని, ఎన్నెన్నో కాళరాత్రుల తరువాత మొదటిసారిగా డాక్టర్ అవసరం వచ్చింది. ఖరీదైన హోటళ్ళలో చల్లని గదుల్లో నాకు తెలియకుండా నాలో జొరబడిన ఆ జబ్బు విషయం తెలిసి, ఆయన చాలా చల్లగా నవ్వేరు. మంచి డాక్టర్‌కు చూపెట్టుకో మని. ఉద్యోగం మానేసి రెస్ట్ తీసుకోమని చెప్పారు. ఆయనకు జీవితం ఉత్సాహభ రితంగా ఉండాలిట. అందిట్లో కష్టాలు, కన్నీళ్ళ బాధలు ఉండేందుకు కుదరదట! నా జీవితంలో ఒక్కో బొట్టుగా ఉత్సాహం సంతోషం జారిపోయాక ఇప్పడిహ ఏం మిగి లిందనీ! ఎ.సి. గదుల్లో, డిమ్‌లైట్ల కింద నేనతనికి రొమాంటిక్ మూడ్ తెప్పిస్తూ అతి చిన్నగా మాట్లాడటమూ, అందంగా నవ్వ టమూ, అలవోకగా పైట జార్చటమూ, ఇవన్నీ అన్నం తిన్నంత సహజంగా నాకు చాతనయినాయి. బతుకు గురించి ఆలో చించకపోవడమూ చాతనయింది కానీ..ఆ తరువాత

ఆరోగ్యం బాగుపడిందని, రుజువూ, సాక్ష్యమూ తెచ్చినా నన్ను నేను ప్రద ర్శించుకొన్నా, ఆయన నా మొకం చూడ నవేశారు. రేపెల్లాగన్నా ప్రశ్నార్థకం కళ్ళదుం దుకు వచ్చేసే సరికి, జారిపోతున్న పగ్గాలు అందిపుచ్చుకొన్నా. అయితే నాకొకటే ఆశ్చర్యం. శరీరాన్ని వెలకట్టే తూనికలూ, కొలతలూ ఎవరి కళ్ళల్లో వుంటే వాళ్ళ చేతుల్లోకి వెళ్ళటం నాకంత సులభంగా ఎల్లా చేతనయిందా అన్నదే.

ఎవ్వడో, ఎక్కడో, కాస్త అజాగ్రత్తగా ఉంటే రైడింగ్‌లో దొరికితే.."ఈ బతుకు బతికేందుకు సిగ్గులేదా?" అని, ఏ దయ గల పెదవులైనా పలికితే, జామీను కట్ట గలిగేదాన్ని కానీ సమాధానం ఇవ్వలేకనే పోయేదాన్ని. పుట్టుకతో కొన్ని లెక్కలతో వుడతారు కొందరు. వాళ్ళ కళ్ళల్లో తూని కలు, పడికట్టురాళ్ళు ఉంటాయి. నేనిక్కడ వస్తువుగా మాత్రం తూగగలగేను. ప్రతి మనిషికీ కూడు, గుడ్డ, నీడ అవసరమే. ఈ కనీసావసరాలు తీరే దారే నాకు లేదు.

○○

బొద్దుగా గుండ్రంగా వుండే నేను నాజూగ్గా, మల్లె మొగ్గలా మారిపో వడమూ, బుగ్గ లకు రంగేసి నట్టుగా పెద వుల మీదికి, నవ్వును అతికిం చడమూ వంటి విద్యలు అలవో కగా అలవడ్డాయి నాకు.

○○





సుప్రసిద్ధ కవి, పరిశోధకులు, రచయిత ప్రొ. జయధీర్ తిరుమలరావుకి ప్రతిష్ఠాత్మకమైన 'కె.సి. గుప్తా అవార్డు' లభించింది. తన పేరిట ఏర్పాటుచేసిన ఈ అవార్డును ప్రొ. తిరుమలరావుకు అందజేస్తున్నట్టు కె.సి. గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఉపకరించే రీతిలో చేసిన పరిశోధనలకు, రచనలకు గాను ఆయనకు అవార్డు లభించింది. సుమారు పదేళ్ళు తెలుగు అకాడమీలో పనిచేశాక ప్రస్తుతం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రచురణల విభాగానికి డైరెక్టర్‌గా వుంటున్నారు. ఆయనకు ఆగస్టు నెల మొదటి వారంలో అవార్డు ప్రదానం జరుగుతుంది.



# సభాపర్వం

ఇటీవల హైదరాబాద్‌లో యువ భారతి సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖకవి తాళ్ళపల్లి మురళీధర గౌడు తెలుగు కవితల ఆంగ్లానువాద గ్రంథావిష్కరణ సభ జరిగింది. గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కె.వి.రమణ (ఎడమ నుండి కుడికి) రచయితతో పాటు డాక్టర్ శ్రీనివాసాచార్య, డాక్టర్ కె.ఆర్.కె.మోహన్, ఆచార్య. కొత్తపల్లి వీరభద్రరావు డాక్టర్ ఎస్.ఎస్.ప్రభాకర్‌రావు, ఆచార్య వి.వి.బి.రామారావు (అనువాదకులు)లతోపాటు ఎస్.బసవలింగప్ప వున్నారు.



కష్టపడి బతికే అవకాశం కోసం నా అణువణువు తహతహ లాడింది. నా శరీరమే నాకు అవరోధమయిందంటే నమ్మితీరాలి. నెమ్మదిగా నా గదిలో అలమారులో మందు సీసాల వరసలు పెరగటమూ అప్పుడే. నేను ఎంత రాత్రివేళకు వచ్చినా అమ్మ అలా గది గుమ్మంలో కూలబడి చూస్తూనే ఉండేది. తలుపు నెట్టుకొని లోపలికి వస్తూ నేనా మెవైపు చూసేదాన్ని. నా శరీరం, దానికి కలిగే బాధ, నా గుండె అది పొందే వేదన తెలిసిన కళ్ళవి. నా మనసు అమ్మ కళ్ళల్లో కనిపించేంది నాకు. మందు వేసంగిలో మంచి గంధపు చల్లని స్పర్శలో, అమ్మ చూపు నన్ను చుట్టుముట్టేది. అమ్మకూ, నాకు ఇద్దరికే తెలుసు మాట్లాడు కొందుకు ఏమీ ఉండదని. నా జుట్టు రాలిపోవటం, చేతులమీదకు మచ్చలు చేరటం, మాటి మాటికీ డాక్టర్ అవసరం రావడం అమ్మ నిస్సహాయంగా చూస్తూ ఉండేది. జ్వరం ఉండేది తరచుగా నాకు. జ్వరం మగత విడిచాక ఏ రాత్రి వేళన్నా కళ్ళు తెరిస్తే నామొకం చేతులతో నిమురుతూ కన్నార్పకుండా నావైపు చూస్తున్న అమ్మ కనిపించేది. నా చేతుల మచ్చల్ని, పల్చనయిపోతున్న జుట్టునీ తాకుతూ, నా తల గుండెకి హత్తుకొంటున్న అమ్మ చేతుల్లోనే పసిదాన్నై వశం తప్పేదాన్ని. జీవితం జీవించాలనే బలీయమైన వాంఛ నన్ను లేచి తిరిగేలా చేసేది.

నా వంటి రంగులాగే నా సంపాదనా తగ్గిపోయింది. ఎ.సి. గదుల్లోంచి, గుడిసెల్లోకి, రోడ్డుపక్కని చీకట్లోకి జీవితం విశాలమైపోయింది. ఇప్పుడు అద్దం చూసుకొంటే నన్ను నేను గుర్తుపట్టలేను. మచ్చలు కనిపించనివ్వని దట్టమైన మేకప్ పొరలమాటున నా చిరునవ్వు శవం నవ్వులా ఉండేది. ఉన్న నాలుగు వెంట్రుకలకు సవరం జడ తోడుగా, వేలాడే మల్లెపూల సాక్షిగా, చవుకబారు మెరుపులు చారె సాక్షిగా నేనిప్పుడు బతుకుతున్న శవాన్ని. నేను మీకు తెలుసును. నన్ను చాలామంది ఎరిగుండవచ్చు. రోడ్డుపక్కన కరెంటు స్థంభపు వెలుగులో నేను కనిపించి ఉండవచ్చు. ఏ అడ్డరోడ్డు దగ్గరో, రోడ్డుపక్కన లారీలు ఆపుతూనో చూడవచ్చు నన్ను. పదిహేను రోజుల కొకసారి పోలీస్ వ్యాన్ ఎక్కుతూ లేదా కోర్టులో ఫైన్ కట్టేసి నీరసంతో మెట్లు దిగుతూ చాలాసార్లు అందరికీ కనిపించాను కూడా. సాయంత్ర వేళల్లో, జరీచీరె కట్టుకొని వెలుగు చీకటిలాగా సగం నెరిసిన తలకట్టులో, చిన్నముడిమీద రెండే రెండు మల్లెమొగ్గలు గుచ్చుకొని చేత్తో కొబ్బరికాయ పుచ్చుకొని, గుడిమెట్లు ఎక్కే ముత్తయిదువులానో, నాయిల్ చారె కట్టుకొని చంటిబిడ్డను మోసుకొంటూ ఎప్పుడు తన కంటే బారెడు దూరం ముందు చేతులు ఊగించుకొంటూ నడిచే మొగుడితోపాటు నడవాలని తాపత్రయపడి, గబగబా అడుగులేసే ఇల్లాళ్ళలోనో నా పోలికలు ఎప్పుడూ కనిపించవు. అసలుండవు గాగక ఉండవు. నా జ[illegible]ంతా పాట్లం కట్టేసి వేనీ మాదిరిగా మాత్రమే ఉంటానని, ఈ అంచు దాటనే దాటననీ ఎవురికో మాట ఇచ్చిన దాఖలాలు నా బతుకులోనే లేవు. హద్దులెరగని నెర్రపూల అడవిలాగా వికసించి బతికేను. తూనిక్కలు, కొలతలకు బతుకుల్లో అవకాశం ఉందని ఎప్పుడైతే తెలిసిందో అప్పుడే జీవితానికి కొత్త అర్థం వచ్చేసింది. అయితే నన్ను భయపెట్టి బాధపెట్టిన క్షణం ఒక్కటే మానవత్వం పట్ల నమ్మకంపోయిన క్షణం. నన్ను నన్ను పణంగా పెట్టుకొంటే తప్ప బతికే అకాశంలేదని లేనిన క్షణం. వేల అడుగునుంచి నా అరకాళ్ళలోకి అలా భగ్గున మండుతూ నన్ను వణికించిన క్షణం. ఆ క్షణమే పెనుమంటగా మారి నన్ను చుట్టుముట్టేసింది. అప్పటినుంచి ఇప్పటివరకూ జీవితం జీవించటం కోసమే అయితే నేను జీవిస్తూనే ఉన్నా. జీవితం నాకేమిచ్చిందో అది రెండు చేతుల్తోను అందిపుచ్చుకొన్నా. నన్ను దహించే అగ్నిమటుకు నన్ను వదిలిపెట్టలేదు. నేను కాలి కట్టెనైపోతూ, మండిపోయి రాలిపోతూ, మళ్ళీ మనిషినయిపోవడం నా నీళ్ళురాని కళ్ళకి కనిపిస్తుందంటే నమ్మరూ...? ◆